# ప్రజా చైతన్యం కోసం కృషి చేసిన ప్రజా వాగ్గేయ కారులు వంగ పండు, గద్దర్‌లు

● గద్దర్ అన్న వర్ధంతి సభను విజయవంతం చేయండి ● వంగపండు ప్రసాదరావు వర్ధంతిని ● ప్రజల పాట దినోత్సవంగా జరుపుకోవాలని ● గద్దర్ ఫౌండేషన్ కార్యదర్శి జీవి సూర్యకిరణ్








అల్వాల్,మేజర్ న్యూస్ : గద్దర్ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలని వక్తలు పిలువునిచ్చారు . ఆదివారం వెంకటాపురంలోని మహాబోధి విద్యాలయంలో సీనియర్ నాయకుడు సీఎల్ యాదగిరి అధ్యక్షతన ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు వంగపండు ప్రసాదరావు నాలుగో వర్ధంతి సభను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా గద్దర్ ప్రథమ వర్ధంతిని ఆగస్టు 6న రవీంద్ర భారతి లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు . ఈ సందర్భంగా గద్దర్ ఫౌండేషన్ కార్యదర్శి గద్దర్ కుమారుడు జీవి సూర్యకిరణ్ మాట్లాడుతూ ప్రజావాగ్గేయకారుడు వంగపండు ప్రసాదరావు వర్ధంతిని ప్రజల పాటల దినోత్సవం గా నిర్వహించు కోవాలని కోరారు. వంగపండు . జానపదం లో శ్రీకాకుళం యాసలో ప్రజా చైతన్యం కోసం ఎంతగానో కృషి చేశారని ఒకవైపు ప్రజాయుద్ధ నౌక గద్దర్ మరోవైపు వంగపండు ప్రసాదరావులు ఎంతో సన్నిహితంగా కదిలే వారిని ప్రజా చైతన్యం కోసం నిర్విరామంగా తమ పాటల ద్వారా కృషి చేశారని సూర్య కిరణ్ అన్నారు.. ఈ సందర్భంగా ఆగస్టు 6న రవీంద్ర భారతి లో నిర్వహించే గద్దర్ ప్రథమ వర్ధంతిని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు తమ తమ వంతుగా భాగస్వాములు కావాలని పిలువునిచ్చారు. కార్యక్రమం లో సి.యల్.యాదగిరి, ఆర్.చం ద్రశేఖర్, ఆశా శ్రీరాములు, కే.డి.రమేశ్, వై.నరసిం గ్ రావు, జి. రాజయ్య, గద్దం శ్రీనివాస్, రఘునాథ్, సురేష్, డోలాక్ యాదగిరి, ఐడిపియల్ కృష్ణ, వరంగల్ సాంబాయ్య టి యాదలయ్య,సి.యల్. క్రిష్ణ,మొదల గువారు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు ఆధ్వర్యంలో శ్రీ చండీ హోమం

## హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ చండీ హోమం పూజ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆషాఢమాసం సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, ఆయురారోగ్యాలతో , ధనధాన్యాలతో దిన దినాభివృద్ధి చెందాలని లోక కళ్యాణార్థమై చండి హోమం నిర్వహించడం చాలా శుభసూచకమని తల్లి జగన్మాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని సుఖసంతోషాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,పద్రసాద్, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా , వరలక్ష్మి, భవాని దేవాలయ కమిటీ మరియు ప్రధాన అర్చకులు, వేదపండితులు ,భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు కానుక దేవేందర్ 'రాజ్యాంగం'

## తెలంగాణ హైకోర్టు జస్టిస్ జి రాధా రాణి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీసీఈ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు తుళ్ళ దేవేందర్ గౌడ్ సంక్షిప్తంగా, సరళమైన భాషలో భారత రాజ్యాంగాన్ని ప్రజలకు కానుకగా అందించాలని తెలంగాణ హైకోర్టు జస్టిస్ జి రాధా రాణి అన్నారు. ఆదివారం కోఠి లోని హనుమాన్ టేక్డి లోనీ బీసీసీఈ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని భారత రాజ్యాంగం (సంక్షిప్త)పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలుగు, ఆంగ్ల భాషలో ప్రచురించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో దేశ ప్రజలు ఎంతో పరిణీతిని చూపారని అన్నారు. పాలకులు తప్పు చేస్తే సరిదిద్దె బాధ్యత కూడా ప్రజలదే అని పేర్కొన్నారు. బీసీసీఈ ఇంచార్జ్ ,కవి, జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్ సమన్వయకర్తగా నిర్వహించిన ఈ సమావేశంలో పుస్తకాన్ని అందించిన టీ. దేవేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల తన అనుభవాన్ని జోడించి ,ఈ పుస్తకాన్ని తెచ్చానన్నారు. ప్రజలే పాలకులుగా మారి విఫలమైన వ్యవస్థలను సరైన మార్గంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్, ఢిల్లీ యూనివర్సిటీ, విశ్రాంత ఆచార్యులు ఐ తిరుమలి ,ఉమ్మడి హైకోర్టు జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నాగమ్మ పూలే, బహుజన ఫ్రంట్ నేత నల్ల సూర్య ప్రకాష్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, దిగంబర కవి నగ్నముని సిఎల్ఎం గాంధీ, ఎండి రఫీ, జి రాములు, డాక్టర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు. సైంటిస్ట్, ఉపాసకులు దేవరపల్లి హరిప్రసాద్ సమావేశాన్ని బుద్ధ వనంతో ప్రారంభించటం విశేషంగా ఆకట్టుకున్నది .సమావేశం చివర సభ్యులకు రాజ్యాంగ కాపీలు అందించారు.

# ఘనంగా ముగిసిన గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక ఏల్లమ్మ-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు

● గోల్కొండ కోటకు చివరి రోజు బోనాల ఉత్సవాలకు భారీగా తరలివచ్చిన భక్తులు.... ● అమ్మవారికి ఘనంగా బోనాలు-వడి బియ్యంను సమర్పించిన భక్తులు..... ● కట్టుదిట్టమైన భారీ పోలీసు బందోబస్తు -అడుగడుగునా పోలీసుల పహారా.... ● ప్రశాంత వాతావరణంలో ముగిసిన గోల్కొండ కోటలోని శ్రీ ఏల్లమ్మ-శ్రీమహంకాళి అమ్మవారి బోనాలు.....









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీ ఏల్లమ్మ-మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం సాయంత్రం దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,ఉత్సవ కమిటీ తాత్కలిక చైర్మన్ అర్వింద్ మహేష్‌కుమార్‌ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. జూలై,7వ తేదిన ప్రారంభంఅయిన అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బోనాల ముగింపు రోజు కావడంతో ఆదివారం ఉదయంనుంచే నగరంనుంచేగాక,శివారు ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలతోపాటు,వడి బియ్యంను సమర్పించి, అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మొదట గోల్కొండ కోటలోని శ్రీ మహంకాళి అమ్మవారిని, ఆతర్వాత ప్రక్కనేఉన్న శ్రీ ఏల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని,అనంతరం శ్రీహనుమాన్ దేవాలయంను దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాలు ముగింపు రోజు కావడంతో గోల్కొండ కోట ప్రాంగణంలో ప్రత్యేకంగా పోలీస్ క్యాంపు,డి.ఎం.అండ్ హెచ్.ఓ. ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం,జలమండలి తరపున తాగునీటి ప్యాకెట్ల పంపిణీ శిబిరం,విద్యుత్,రెవెన్యూ,బల్దియా సానిటేషన్, ఆర్. అండ్ బి. తరపున బారీకేట్లు,పురావస్తు శాఖ తరపున సిబ్బంది,దేవాదాయ శాఖ తరపున సిబ్బంది పాల్గొని తమవంతు సేవలు అందించారు. గోల్కొండ కోట పరిసర ప్రాంతాల్లో ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండ సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. చంద్రమోహన్ పర్యవేక్షణలో గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యలో భారీ పోలీసు బందోబస్తుతోపాటు మహిళా పోలీసులను రంగంలోకి దింపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ పోలీసులుకూడ తమవంతు పాత్రను పోషించారు. గోల్కొండ కోటలోని శ్రీ ఏల్లమ్మ-శ్రీమహంకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు,భక్తులు ప్రత్యేకంగా అమ్మవారి నామస్మరణ చేసుకుంటూ కోట కిందినుంచి మొత్తం 355 మెట్లను ఏక్కి,అమ్మని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్వాన్ రాంసింగ్‌పురా ప్రాంతానికి చెందిన పలువురు యువకులుకల్సి ప్రతి ఏటా బోనాల ముగింపు సమయంలో భక్తులందరికి పెద్ద ఏత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతుంటారు. ఈసారికూడ యువకులందరుకల్సి పెద్ద ఏత్తున అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టి,భక్తుల ఆకలిని తీర్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం "ఏ" బ్లాకు ప్రెసిడెంట్ "నాగారం వేణు గౌడ్" విచ్చేసి, యువకులంతాకల్సికట్టుగా భక్తులందరికి ప్రతిఏటా అమ్మవారి బోనాల ముగింపు రోజున వచ్చే భక్తులకు అన్నదానం చేయడంపట్ల ఆయన ప్రత్యేకంగా యువకులను అభినందించారు. ఈ సందర్భంగా గోల్కొండ కోటలో అమ్మవారి బోనాల ఉత్సవాలు ఏవిధంగా జరుగుతున్నాయో,పోలీసు అధికార,సిబ్బంది ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారో, స్వయంగా సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. చంద్రమోహన్ గోల్కొండ కోటకు విచ్చేసి,అక్కడి పరిసరాలను సందర్శించి,పోలీసు బందోబస్తును ప్రత్యేకంగా పర్యవే క్షించారు. ప్రారంభంలో గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్‌తో గోల్కొండ కోటలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు గురించి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు.





# ప్రభుత్వం నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటును విరమించుకోవాలి

● దామగుండాన్ని కాపాడుకుందాం, ప్రకృతిని రక్షించుకుందాం ● ప్రజాసంఘాల నాయకులు




పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 04): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న నేవీ రాడార్ స్టేషన్ ప్రాజెక్టును వెంటనే విరమించుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మహేందర్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పిఓడబ్ల్యూ జిల్లా కన్వీనర్ గీత పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దామ గుండాన్ని కాపాడుకుందాం నేవీ రాడార్ స్టేషన్ వ్యతిరేకిద్దాం అని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు తో మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణం అతి పురాతనమైన సుప్రసిద్ధ ఆలయం పశుపక్షాదులు సుందరవనాలు కనుమరుగయ్యే అవకాశం ఉందన్నారు. ప్రకృతిని విధ్వంసం చేసే ఏ అభివృద్ధి కార్యక్రమమైనా సరైన విధానం కాదని వారు మండిపడ్డారు. ఈ ప్రాంత ప్రజలంతా వ్యతిరేకిస్తుంటే ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్టు పైన ఎందుకు అంత మక్కువ చూపిస్తుందో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటును విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు బసవరాజ్ గౌడ్, తిరుపతి గౌడ్, యువజన సంఘాల సభ్యులు సత్యనారాయణ, రమేష్, అప్పు, ప్రజాసంఘాల నాయకులు, రాజేష్, రాములు, జైపాల్, శ్రీకాంత్, అశోక్, సురేష్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ దేవతకు బోనాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 4):
కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో మైసమ్మ దేవతకు బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, గంధం, పూలు తదితర వాటితో బోనాలను అలంకరించి ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు.

# సబ్ స్టేషన్‌లను ప్రారంభించనున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (ఆగసుట 04): తాండూరు మండల పరిధిలోని జిన్ గుర్తి గ్రామ సమీపంలో విద్యుత్ 33/1కేవీ సబ్ స్టేషన్‌ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా చంద్రవంచ సమీపంలో 33/1కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థా శంకుస్థాపన చేయనున్నట్లు ఓ ప్రకటనలో ఎమ్మెల్యే ప్రజా పాలన కార్యాలయం నుండి పేర్కొన్నారు.

# దొంగ యెన్కెపల్లి గ్రామంలో ముదిరాజుల ఆత్మీయ సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 04):
దోమ మండలపరిధిలో ని దొంగ యెన్కెపల్లి గ్రామంలో ఈరోజు గ్రామంలోని బిసి సంఘం ఆధ్వర్యంలో పెద్దలు యువకులు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై సమావేశంలో మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి బీసీల సంక్షేమానికి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలోని బీసీల సంక్షేమానికి ఆర్థిక అభివృద్ధికి మనవంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించారు. పార్టీలకు అతీతంగా అందరం ఐకమత్యంగా ఉండి బీసీల హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య, తలారి శ్రీనివాస్, సంజీవ్ కుమార్, వెంకటేష్, గోపాల్, భీమయ్య, గోపి, సైదులు, యాదయ్య, అనంతయ్య, దేవయ్య, నరేష్, శ్రీనివాస్, సాయిబాబు, చెన్నయ్య, అంజి, అశోక్, హన్మంతు, వీరేష్, నాగయ్య, బాలు, నరేష్ శ్రీకాంత్,సంజీవ్, మొనాచారి, బిచ్చయ్య ,రాములు, చంద్రయ్య, వెంకటయ్య, బాలు గ్రామ బీసీ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## కన్వీనర్‌గా మహేందర్ బాబు కో కన్వీనర్‌గా మహేష్ యాదవ్ – అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; లస్కర్ జిల్లా సాధన సమితి ఖైరతాబాద్ నియోజకవర్గం కన్వీనర్‌గా మహేందర్ బాబు, కో కన్వినర్ గా మహేష్ యాదవ్ ను లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఆదివారం ఖైరతాబాద్ లో జరిగిన సమావేశం లో ఈ మేరకు నియామక పత్రాల ను జిల్లా అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అందజేశారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు జరిగితే కలెక్టర్ కార్యాలయం, పోలీస్ కమీషనర్ కార్యాలయం జిల్లా కోర్ట్, ఉద్యోగా అవకాశాలు తదితర లాభాలను గుర్రం పవన్ కుమార్ సమావేశంలో వివరించారు. సమావేశానికి ముందు లస్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు ఖైరతాబాద్ బడా గణేష్ కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో జీవిస్ బాలరాజ్ యాదవ్, శైలేందర్, జగదీష్ గౌడ్,సునీల్ ముదిరాజ్, శ్రీకాంత్ ఈడ్డి,కృాఎష్ణ ముదిరాజ్,అశోక్ చారి, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం విజయవంతం చేయాలి



శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 04) : రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్ఠాత్మకముగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ పిలుపునిచ్చారు. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం పై మున్సిపల్ సిబ్బందితో కార్యనిర్వహణ సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగంగా సోమవారం జరిగే ప్రారంభోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. మొదటిరోజు తూంకుంట లోని జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ర్యాలీ కార్యక్రమము ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఏఎస్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు, జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త, మేడ్చల్ నియోజకవర్గ శాసన సభ్యులు చామకూర మల్లా రెడ్డి, చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, కో – ఆప్షన్ సభ్యులు, రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. పట్టణ ప్రజలు సైతం అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమీక్షా స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం కరపత్రాలను కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆద్వర్యంలో బోనాల ఉత్సవాలు

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్.
ఎస్పీఆర్‌హిల్స్‌లోని ప్లేగ్రౌండ్‌లో కొలువుదీరిన బండ మైసమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వడ్డెర సంఘం నాయకులు ముద్దంగుల శేఖర్ ఆద్వర్యంలో ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం సభ్యులు సీఎన్.రెడ్డిని సన్మానించి బండ మైసమ్మ అమ్మవారికి ఉన్న ప్రత్యేకతను తెలియజేశారు. వడ్డెర కుటుంబ సభ్యులు తమ వాహనాలకు పూజలు చేసిన అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ క్వారీగా ఉన్న ఈ స్థలంలో కొలువుదీరిన బండ మైసమ్మ అమ్మవారికి గత 40 యేండ్లుగా వడ్డెర సంఘాల ఆద్వర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు ప్రత్యేక పూజలు, సాయంత్రం అమ్మవారి ఊరేగింపు అంగరంగ వూభవంగా నిర్వహిస్తు తమతమ కష్టాలను దూరం చేసే విధంగా వడ్డర కుటుంబాలు అమ్మవారిని కొలుచుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, మోఘన మల్లేష్ , ఈ. వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆండలమ్మ, సింగారి శ్రీనివాస్, మన్సూర్, సాబేర్, శాంతకుమార్, రవి శంకర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం

● తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొనింటి సురేష్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 04): దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో సుప్రీం కోర్టు గత గురువారం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొనింటి సురేష్ అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ... దాదాపు 20 ఏళ్ళకు పైగా చేసిన న్యాయమైన పోరాటం ఫలించిందని, ఉపకులాలకు కోటా రాజ్యాంగబద్ధమేనని తీర్పు ఇచ్చిన 6గురు న్యాయమూర్తులకు కృతజ్ఞతలు చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ల కోసం నిర్విరామ పోరాటం సలిపిన మంద కృష్ణమాదిగకు, తెలంగాణలో ఉద్యోగ నోటిఫికేషన్ల నుంచి వెంటనే వర్గీకరణ బిల్లును అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మద్దతు తెలిపిన దామోదర రాజనరసింహ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చాలా ఏళ్లుగా వెనుకబాటుకు గురై, అభివృద్ధికి నోచుకోలేదని, ఇక నుంచి మాదిగలు అన్ని రంగాల్లో రాణించానికి ఇదొక సువర్ణ అవకాశమని ఆయన అన్నారు.

# కృష్ణంరాజును సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



కృష్ణంరాజును సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 4): యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ యం.కృష్ణం రాజును యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఆదివారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సతీశ్‌రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, కుప్పగిరి అశోక్, అమర్‌నాథ్‌రెడ్డి, మహిపాల్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.మహిపాల్, శ్రీనివాస్, మోహన్, చంద్రప్ప, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**డీడీఎన్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్.జయతీర్థచారి**



కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 4): ఈ నెల 6న కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం 2:30 గంటలకు నిర్వహించే అర్చక ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని దూప దీప నైవేధ్య అర్చక సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎల్.జయతీర్థచారి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడి హోదాలో మొదటి సారిగా జిల్లాకు వస్తున్న దౌల్తాబాద్ వాసుదేవ శర్మకు వికారాబాద్ జిల్లాలోని అర్చకులు ఘన స్వాగతం పలకాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనానికి అర్చకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పోచారం మున్సిపాలిటీలో

# ఘనంగా బోనాల పండుగ


పోచారంలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 04) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామంలో అమ్మవారి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అన్నోజిగూడలోని నల్లపోచమ్మ, ఎర్ర పోచమ్మ, ఈదమ్మ, మహంకాళి అమ్మవార్లను బోనాల పండుగ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు బద్దం మమతా జగన్ మోహన్ రెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, చింతల రాజశేఖర్, నర్రి ధనలక్ష్మి కాశయ్య, గొంగళ్ళ మహేష్, బాలగోని వెంకటేష్ గౌడ్, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, భైర హేమ ఐలయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, అన్నోజిగూడ నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కె.ఎం.రెడ్డి, వైస్ చైర్మన్ పొలగోని వెంకటస్వామి గౌడ్, డైరెక్టర్లు ఆల్వాల దర్శన్ గౌడ్, ధర్మబోయిన శ్రీనివాస్, జీతేందర్ నాయక్, రదారాం యాదగిరి, గ్రామ పెద్దలు, తదితర నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


అన్నోజిగూడ అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# తాండూరుకు నేడు పలువురు మంత్రులు రాక

● పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల తోపాటు ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్న మంత్రులు ● అన్నీ ఏర్పాట్లు చేసిన లోకల్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్(ఆగస్ట్ 04): తాండూరు నియోజకవర్గానికి నేడు సోమవారం నాడు పలువురు మంత్రులు రానున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోపాటు మరో మంత్రి రానున్నట్లు తెలుస్తుంది. తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గంలోని వివిధ చోట్ల ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల తోపాటు పలు శంకుస్థాపనలు చేయనున్నారు. అభివృద్ధి కార్యక్రమాల తోపాటు తాండూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రులు హాజరుకానున్నారు. తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పట్లోళ్ల బాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం


ఛైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న బాల్ రెడ్డి

చేయనున్న విషయం తెలిసిందే. అలాగే బషీరాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి కూడా మంత్రులు హాజరుకానున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పూర్తి చేశారు. తాండూరులో జరిగే మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకరోత్సవా కార్యక్రమానికి కూడా తాండూరు టౌన్ తోపాటు నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకరోత్సవా కార్యక్రమానికి సంబంధించి తాండూరు పట్టణంలోని వివిధ మార్గాలల్లో ఉన్న రోడ్ల పక్కలల్లో ఫ్లెక్సీ లు, బ్యానర్ లు పెద్ద ఎత్తున వెలిసాయి. ఎక్కడ చూసినా మార్కెట్ కమిటీకి సంబంధించిన ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి.




